
Author Of Highest
Number Of Novels
In Telugu
సూర్యదేవర
రామ్ మోహన రావు
రెండోసారి కూడా
నిన్నే ప్రేమిస్తా

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
100 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత

**The Number One Best Selling Author**

# సూర్యదేవర రామ్‌మోహనరావు

92వ నవల

# రెండోసారి కూడా నిన్నే ప్రేమిస్తా

మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

**RENDOSARI KUDA NINNE PREMISTHA**
(Serialised in 'Navya' Weekly')

By

**SURYADEVARA RAM MOHANA RAO**
Sri Venkata Anantha Sai Nilayam
Flat No.63, Road No.71
Navanirman Colony, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by :
**MADHU PRIYA PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Phone : 0866 - 2431969

First Edition : **2012**

Price :
**Rs. 120-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
**AKSHARAM OFFSET PRINTERS**
Vijayawada - 2

# ఆపన్న హస్తాన్నందించే నన్నపనేని

అమెరికాలోనే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో కూడా సేవా కార్య క్రమాలను నిర్వహిస్తూ అందరికి చిరపరిచితునిగా నన్నపనేని మోహన్ గారు పేరు తెచ్చుకున్నారు. సమర్థవంతమైన వ్యాపారవేత్తగా పేరు తెచ్చుకున్న నన్నపనేని గారు తాను సంపాదించే దానిలో అధిక మొత్తాన్ని సేవా కార్యక్రమాలకే కేటాయిస్తున్నారు. అమెరికా వచ్చిన తెలుగువారు అనుకోని ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు వారిని ఆదుకునేందుకు తానా టీమ్ స్క్వేర్‌ను ఏర్పాటు చేసారు. ఈ టీమ్ స్క్వేర్ ఏర్పాటు వెనుక నన్నపనేని మోహన్‌గారి తీవ్ర కృషి ఉంది. ఆపదలో ఉన్నప్పుడు తోటి తెలుగువారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చేలా అందరికీ ఆదర్శంగా నన్నపనేని మోహన్‌గారు నిలిచారు. తాను సహాయపడి తన తోటివారికి కూడా సహాయం చేసేలా ఆయన చేసే కార్యక్రమాలు, కార్యదక్షత ఆయనకు ఎనలేని కీర్తిప్రతిష్టలను తెచ్చిపెట్టాయి. కోటిరూపాయల వ్యయంతో భద్రాచలంలో ఒక ప్రభుత్వ స్కూల్‌ను నిర్మించడం కోసం వీరు ఎంతో శ్రమపడ్డారు. దీంతో పాటు భద్రాచలం పరిసర ప్రాంతాల్లో చేపట్టిన అనేక సామాజిక కార్యక్రమాలు ఖమ్మం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాలో వీరు పలువురికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేషనల్ లీడర్‌షిప్ అవార్డుతోపాటు, కమ్యూనిటీ సర్వీస్ అవార్డు వంటి పలు ప్రతిష్టాత్మకమైన అవార్డులు ఆయనకు లభించాయి.

ఈ సందర్భంలో

**శ్రీ నన్నపనేని మోహన్‌గార్కి, ప్రేమాభినందనలతో ఈ నవలను అంకితమిస్తున్నాను.**

- సూర్యదేవర రామ్‌మోహనరావు

# సూర్యదేవర రామ్‌మోహనరావు
# 1985 నుంచి 2012 వరకు రాసిన నవలలు

| | | |
|---|---|---|
| 1. శతపత్ర | 33. రక్తచందనం | 65. అనూహ్యం |
| 2. రెండోసారి కూడా నిన్నే ప్రేమిస్తా | 34. నా జీవితం నీ కౌగిలిలో... | 66. విజయం |
| 3. కాలచక్ర హోమం | 35. మయసభ | 67. ఆమె.. అతడు..ఆమె.. |
| 4. కృతయుగ్ | 36. లక్ష్యం | 68. పెళ్ళికొడుకు లేచిపోయాడు... |
| 5. గాడ్స్ ఓన్ ప్లాన్ | 37. అపూర్వ | 69. రివర్స్‌గేర్ |
| 6. వశీకరణ యజ్ఞం | 38. సాహసమే ఆమె ఊపిరి | 70. మోహిత |
| 7. మృత్యుంజయుడు | 39. సెప్టెంబర్ 17, 1985 | 71. జీవాత్మ |
| 8. త్రికాలయజ్ఞం | 40. చిక్కలేదు చిన్నదాని ఆచూకి | 72. కిడ్నాప్ |
| 9. మాయ | 41. పరిచయం | 73. యోధుడు |
| 10. మనీ.. మనీ.. మనీ | 42. మూడోమనిషి | 74. గోడ చాటు ముద్దు |
| 11. ప్రేమ.. ఆకర్షణ.. మోహం.. | 43. ప్రేమకు పెట్టుబడి కావాలి | 75. ఈరోజు గడిస్తే చాలు |
| 12. అహో! విక్రమార్క | 44. ముగ్ధ | 76. ఏకవ్యక్తి సైన్యం |
| 13. క్రిమినల్స్ | 45. సంకల్పం | 77. పేపర్ కటింగ్ |
| 14. అక్షరయజ్ఞం | 46. జనవరి 5 | 78. మొగలి బాకు |
| 15. వ్యూహం | 47. సూపర్‌స్టార్ | 79. నిశీధి నియంత |
| 16. మోడల్ | 48. అనితరసాధ్యుడు | 80. వసంతం |
| 17. మనోయజ్ఞం | 49. రివెంజ్ | 81. ప్రేమ |
| 18. ఏ దేశమేగినా... | 50. స్టార్‌వార్స్ | 82. త్రివేణి |
| 19. నువ్వక్కడ... నేనిక్కడ... | 51. లవర్ | 83. బ్లాక్ అండ్ వైట్ |
| 20. నన్ను ప్రేమించిన అపరచితుడు | 52. మేడ్ ఫర్ ఈచ్ అదర్ | 84. ఛాలెంజ్ |
| 21. పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి | 53. ఎర్ర సముద్రం | 85. అజేయుడు |
| 22. మేమూ ప్రేమించుకున్నాం | 55. అశ్వభారతం | 86. ది బెట్ |
| 23. మాయావి | 56. డియర్ | 87. సృష్టి |
| 24. ఫాలాక్షుడు | 57. సాహసి | 88. సంభవం |
| 25. సౌందర్య లహరి | 58. విజేత | 89. ప్రేమ యాత్ర |
| 26. మనోగతం | 59. నేడే విడుదల | 90. క్రాస్‌రోడ్స్ |
| 27. వాస్తవం నుంచి వాస్తవంలోకి... | 60. ఆక్రోశం | 91. నైమిష |
| 28. ఆమెది ఒంటరి పోరాటం | 61. ఆరో రుద్రుడు | 92. దేవుడు వర్సెస్ మానవుడు |
| 29. ముక్తేశ్వరి పునరాగమనం | 62. ఐశ్వర్యరాయ్ వర్సెస్ ఆకలి | 93. ఆత్మాగమనం |
| 30. ప్లే | 63. మానవయజ్ఞం | 94. అంతర్యుద్ధం |
| 31. సక్సెస్ | 64. స్త్రీ విజయం వెనుక పురుషుడు | 95. పెళ్ళిచూపులు |
| 32. డాళింగ్ | | |

# రెండోసారి కూడా
# నిన్నే ప్రేమిస్తా

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా... న్యూయార్క్ మహా నగరం... జాన్.ఎఫ్.కెనడీ ఎయిర్ పోర్ట్.

ఆ రోజు ఉదయం సూర్యుడి ప్రభాత కిరణాలను చీల్చుకుంటూ వెండి మబ్బుల మీదుగా దూసుకొచ్చిన ఏర్‌బస్ ఒకటి రన్‌వే మీదుగా పరుగులు తీసి లాండయింది.

అది ఇండియా నుండి లండన్ మీదుగా వచ్చిన విమానం. ఎక్కువమంది భారతీయులే ఉన్నారు. ప్రయాణీకులు టెర్మినల్స్‌కి చేరుకోగానే ఇమిగ్రేషన్ ప్రాసెస్ ఆరంభమైంది. ఇమిగ్రేషన్ కాగానే కస్టమ్స్ కౌంటర్స్‌కి చేరుకుంటున్నారు ప్రయాణీకులు.

కస్టమ్స్ అధికారులు ప్రతి ఒక్కర్ని లగేజితో పాటు చెక్ చేసి పంపిం చేస్తున్నారు. వెయిటింగ్‌లో వున్న ప్రయాణీకుల్లో హరి శంకరశాస్త్రి అనే ఆయనున్నారు.

జరీ అంచు ఎర్రటి శిల్కు పంచె... గోధుమ రంగు పొత్తూరు శిల్కు జుబ్బా ధరించారు. నుదుట విభూది రేఖల మధ్య ఉదయించే సూర్యుడిలా ఎర్రటి కుంకుమ బొట్టు. ముఖంలో ఏదో తెలీని పవిత్రత, స్వచ్ఛత, గాంభీర్యం, ఆత్మవిశ్వాసం... తను నమ్మిన శాస్త్రం మీద పట్టు ఉన్న ఠీవి. ఇతరుల పట్ల దయ, కరుణ ప్రేమ కనబరిచే చూపులు.

ఒక చేతికి బంగారు వాచీ. రెండో చేతికి పసిడి మురుగు. మెడలో బంగారు రుద్రాక్షమాల. పాదాలకు ఆకుచెప్పులు ధరించి విశిష్టంగా కనబడు తున్నారు. భుజాన జరీ అంచు ఉత్తరీయం ఉంది. ఏభై దాటిన వయసాయనది. చూడగానే చేతులెత్తి నమస్కరించాలనే భావం చోటు చేసుకుంటుంది ఎవరిలోనైనా. చాలాసార్లు అమెరికా వచ్చిన అనుభవం కావచ్చు. తన వేషధారణని ఫారెనర్స్ వింతగా చూస్తున్నా పట్టించుకోడం లేదు. కాని ముఖంలో ఏదో చిన్నపాటి ఉద్రిక్తత. చంచలంగా అటు యిటు చూడసాగారు. ఆయన వెనకే నిలబడున్న యువతి ఆ విషయం గమనించి ఒకింత ఆలోచనకు లోనయింది.

సుమారు ఇరవై మూడేళ్ళ వయసుంటుందామెకు. అద్వితీయమైన అందం ఆమెది. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా ఆమెకేసి చూడకుండా వెళ్ళలేకపోతున్నారు. ఫ్లయిట్‌లో ఆమెను చూసారు శాస్త్రిగారు. చూడగానే ఆమెపట్ల ఏదో వాత్సల్యం ఆయనలో చోటు చేసుకుంది. తనతోపాటే హైదరాబాద్‌లో విమానం ఎక్కిందని గమనించారాయన.

లక్షమందిలో వున్నా గుర్తు పట్టేంత గొప్ప సౌందర్యవతి. కట్టుబొట్టు చక్కగా వుంది. ప్రయాణ సౌలభ్యం కోసం చుడీదార్ ధరించింది. నవ్వుతుంటే కళ్ళు కూడా నవ్వుతున్నట్టున్నాయి. అసలామె నవ్వకుండానే ఆమె కళ్ళు నవ్వుతున్నట్లుంటాయి. అదో వరం ఆమెకు. ఇద్దరికి గత పరిచయం ఏమీ లేదు. ఆయన ముఖంలో టెన్షన్ గమనించి చేతులెత్తి నమస్కరించి, పలకరింపుగా నవ్వింది అమ్మాయి. శాస్త్రిగారు కూడా నవ్వారు.

"ఏంటి సార్. మీరేదో టెన్షన్ పడుతున్నట్టున్నారు" పలకరించిందా యువతి ఉండబట్టలేక.

శాస్త్రిగారి ముఖంలో ఆశ్చర్యం...

"అరె! నువ్వు తెలుగమ్మాయివా?" అనడిగారు.

అవునన్నట్టు తలూపిందామె.

"ఫస్ట్ టైం అమెరికా వచ్చారా?"

"లేదమ్మా... మూడుసార్లు వచ్చాను" అన్నారాయన.

"ఫస్ట్ టైం వచ్చాను. నాకే టెన్షన్ లేదు. మూడుసార్లు వచ్చారు. ఎందుకు టెన్షన్?" అడిగిందా అమ్మాయి.

"ఎందుకూ అంటే... నా భవిష్యత్తు నాకు తెలుస్తోంది గనుక... ఇంతకీ నువ్వు...?"

"అయాం సంజనా... సంజనా ఫ్రం హైద్రాబాద్."

"వూహు... ఇక్కడ యూనివర్సిటీ ఆఫ్ లాంగ్ ఐలాండ్ బ్రూక్లిన్‌లో ఎమ్.ఎస్. సీటు వచ్చింది. జాయినవటానికొచ్చాను."

"స్టడీస్ కోసం వచ్చావన్నమాట. వెరీగుడ్. నన్ను హరి శంకర శాస్త్రి అంటారు."

"మీరెందుకొచ్చారు?" అడిగిందామె.

"జాతకాలు చెప్పటానికి... నేను జ్యోతిష్య పండితుడిని"

ఆమె ఒకింత ఆశ్చర్యంగా చూస్తూ కళ్ళు చక్రాల్లా తిప్పింది.

"అమెరికాలో జాతకాలా?" అంది నమ్మలేనట్టు.

"మరీ ఆశ్చర్యపోతావేమిటమ్మాయ్... ఇక్కడ మనుషుల్లేరా? వీరికి భూత, భవిష్య, వర్తమాన కాలాలుండవా? నేను దేవీ ఉపాసకుడ్ని. ఫేస్ రీడింగ్, సంఖ్యాశాస్త్రం, హస్తసాముద్రికం, పంచాంగం, జ్యోతిషం, ఖగోళం మీదనే నా జీవిత కాలాన్ని వెచ్చించిన జ్యోతిష శాస్త్రవేత్తను. జాతకరత్న బిరుదాంకితుడ్ని. వాగ్దేవి సరస్వతి ఎప్పుడూ నా నాలుక మీద ఉంటుంది.

అది నా గొప్ప కాదు. అది అమ్మవారి కృపాకటాక్షాలు. మా నాన్నగారు కాశీ విశ్వనాథ అన్నపూర్ణేశ్వర శాస్త్రిగారు. మా తాతగారు శ్రీశైల మల్లికేశ్వర శాస్త్రిగారు. మా ముత్తాత అరుణాచలేశ్వర శాస్త్రిగారు. తరతరాలుగా మా

కుటుంబం మహారాజులకు, చక్రవర్తులకూ జ్యోతిషం చెప్పే పవిత్ర వృత్తిలోనే కొనసాగుతూ వస్తోంది. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా మేం జ్యోతిషానికి అంకితమైపోయాం.

మా కుటుంబ దైవం వాగ్ధేవి మాత. మా ఇష్టదైవం వీర బ్రహ్మేంద్ర స్వామి. ఏ ఆధునిక శాస్త్ర విజ్ఞానపు అండ లేకుండానే 60 సంవత్సరాల క్యాలండర్ తయారుచేసిన కుటుంబం మాది. 14, 15 శతాబ్ధాల్లో హంపి విజయనగర చక్రవర్తుల కుటుంబాలకే జోస్యం చెప్పి సన్మానాలు పొందిన వాళ్లు మా పూర్వీకులు. అంతెందుకు 2009లో తానా మహాసభలకు చికాగో వెళ్ళినప్పుడు ఒసామా బిన్ లాడెన్ 20 నెలల్లో అమెరికా సైన్యం చేతిలో హతమయి పోతాడని ఇల్లినాయిస్ గవర్నర్ డాక్టర్ పేట్ క్విన్‌కి చెప్పాను. జరిగిందా లేదా?

జరిగింది జరిగినట్టు, జరగబోయేది చూసినట్టు, జాతకం చెప్పగల దిట్టనని చెప్పుకుంటారు. వాస్తు శాస్త్రంలో కూడా ప్రావీణ్యం వుంది. ఇక అమెరికా వచ్చానంటే నా ప్రియశిష్యులు ఇక్కడా వున్నారు. వారికి జాతకాలు చెప్పాలి. వాళ్ళు తరచూ ఆహ్వానిస్తుంటారు. నేను వస్తుంటాను" అంటూ తనను పరిచయం చేసుకున్నారాయన.

అలాగా అన్నట్లు రెప్పలార్చి ఆశ్చర్యంగా చూసింది సంజన.

"మిమ్మల్ని కలుసుకోవటం చాలా ఆనందంగా వుంది సార్. కాని మీ టెన్షన్‌కి కారణం చెప్పలేదు" గుర్తు చేసింది.

చిన్నగా నిట్టూర్చాడు శంకరశాస్త్రిగారు.

"చెప్పాగదమ్మా. నా భవిష్యత్తు నాకు తెలుసని" అన్నారు నీరసంగా.

"అంటే?!"

"ఇప్పుడు కస్టమ్స్ వాళ్ళు నన్నాపేస్తారు. పోలీసులు పట్టుకుంటారు. నిజం తెలిసి వదిలేస్తారు."

"వదిలేస్తారు గదా టెన్షనెందుకు?"

"అమెరికా పోలీసులు గదా. వదిలే లోపల ఏం చేస్తారోనని కాస్త టెన్షన్."

నవ్వింది సంజన.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1352**

* * *

**Read other books by Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**